క్లుప్తంగా

'రవన్న వర్ధంతి సభను జయప్రదం చేద్దాం'

నిర్మల్‌చైన్‌గేట్: సుదీర్ఘకాలం సీపీఐఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శిగా పని చేసి అమరుడైన కామ్రేడ్ రవన్న (రాయల సుభాష్ చంద్రబోస్) ఏడో వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి కె.రాజన్న అన్నారు. ఈనెల 10న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఈ సభకు సంబంధించి వాల్‌పోస్టర్లను సోమవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సంఘ భవనంలో ఆవిష్కరించారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కట్ల లక్ష్మి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మహిముద్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

'వెంకట్‌రెడ్డిని అరెస్టు చేయాలి'

ఖానాపూర్: బహుజన నాయకుడు చెరుకు సుధాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై కేసు నమోదు చేయడంతోపాటు అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో రాసమల్ల అశోక్, జాదవ్ అశోక్ ఉన్నారు.

మంత్రి సోదరుడి జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేయిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లక్ష్మణచాంద: జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సోదరుడు, లక్ష్మణచాంద బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి సురేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని తన నివాసంలో లక్ష్మణచాంద మండల బీఆర్ఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వారికి పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్రిష్టారెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు గంగారాం, ముత్యం, గణేశ్, జహీరొద్దీన్, సురేశ్, డిన్నూ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల కోసం ధర్నా


కార్యాలయం ఎదుట మహిళల నిరసన

ఖానాపూర్: పట్టణంలోని డబుల్ బెడ్ రూం ఇళ్లను అనర్హులకు కేటాయించి.. అర్హులకు అన్యాయం చేశారంటూ పలువురు పట్టణానికే చెందిన మహిళలు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఇళ్ల పంపిణీలో అవినీతి, అక్రమాలు జరిగాయని.. బాధ్యులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనర్హుల పేర్లను తొలగించకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ రాజమోహన్‌తోపాటు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జక్కుల గంగామణి, రమాదేవి, సుజాత, కరుణ, లక్ష్మి, దుర్గవ్వ తదితరులు ఉన్నారు.

బీరప్ప ఉత్సవాలు

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో బీరప్ప ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం బీరప్ప–కమరాతిల కల్యాణ వేడుక వైభవంగా నిర్వహించారు. కరీంనగర్ జిల్లా బీర్ల పూజారి అమరగొండ భిక్షపతితోపాటు తిరుపతి, బండారి శ్రీనివాస్, బైరి మల్లేశ్ కళాబృందం పలు కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆలయం నుంచి బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లారు. కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు పెద్ది నర్సయ్య, పెద్ది బీరయ్య, పెద్ది మల్లేశ్, నర్సయ్య, రమేశ్, బీరయ్య పాల్గొన్నారు.

గల్ఫ్ మిత్రుల అండ


సాయం అందిస్తున్న మిత్రులు

లోకేశ్వరం: మండలంలోని బామ్నికే గ్రామానికి చెందిన గొల్ల రాజు రెండు నెలల కిందట దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. సోమవారం బాధిత కుటుంబసభ్యులకు బామ్నికే గ్రామానికి చెందిన పలువురు గల్ఫ్‌మిత్రులు పోగు చేసిన రూ.52,126 అందజేశారు. అండగా ఉంటామని.. అధైర్యపడొద్దని వారు భరోసానిచ్చారు.

ఆహ్లాదం.. పల్లె ప్రకృతివనం



పొట్టపెల్లి(కే) గ్రామంలోని పల్లె ప్రకృతివనం

- వివిధ మొక్కలు పెంచుతున్న వైనం
- వాకింగ్‌ట్రాక్, బెంచీలు ఏర్పాటు
- పల్లెల్లో సేదతీరుతున్న చిన్నారులు, పెద్దలు


రాచాపూర్‌లోని వనం

లక్ష్మణచాంద: ప్రజలకు ఆహ్లాదం పంచేందుకు పట్టణాల్లో పార్కుల మాదిరి.. గ్రామపంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటుచేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇందులో వివిధ రకాల మొక్కలు నాటడంతో పచ్చదనం పెరిగి ప్రకృతివనాలు కనువిందు చేస్తున్నాయి. ఈ వనాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్‌లు, కార్యదర్శులు ఒకరికొకరు పోటీపడుతున్నారు. పొద్దంతా వ్యవసాయం, ఇతర కూలీ పనులతో అలసిపోయిన వారికి ఈ వనాలు స్వాంతన చేకూరుస్తున్నాయి.

మండలంలో 18..

మండలంలోని 18 గ్రామపంచాయతీల పరిధిలో 18 పల్లె ప్రకృతి వనాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఒక్కో గ్రామంలో ఎకరం విస్తీర్ణానికి తక్కువ కాకుండా వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలతోపాటు నీడనిచ్చే మొక్కలను పెంచుతున్నారు. వనంలో వాకింగ్ ట్రాక్, చిన్నారులు, పెద్దలు సేదతీరేందుకు బెంచీలు కూడా ఏర్పాటు చేశారు. మానసిక, శారీరక ఉల్లాసానికి రోజు సాయంత్రం చిన్నారులు, వృద్ధులు నిత్యం ఈ వనాల్లోకి వెళ్లి గంటపాటు కూర్చొని వస్తున్నారు. నాటిన మొక్కలకు నిత్యం పంచాయతీ కార్మికులు నీళ్లు అందిస్తుండటంతో ప్రస్తుతం మొక్కలు ఏపుగా పెరిగాయి.

గ్రామాల్లో ఆహ్లాదం..

మండలంలోని పార్‌పెల్లిలో గ్రామం మధ్యలోనే పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడంతో ప్రజలకు నిత్యం ఆహ్లాదం పంచుతుంది. పొట్టపెల్లి(కే)లో పాఠశాల ఆవరణలో వనంలో పచ్చదనం కనువిందు చేస్తుంది. అలాగే న్యూకంజర్, లక్ష్మణచాంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీ స్థలంలో, ధర్మారం పోచమ్మ ఆలయ ఆవరణలో, బోరిగాం, కనకాపూర్, తదితర గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు ఆహ్లాదం పంచుతున్నాయి.

ప్రశాంతంగా అన్పిస్తుంది



మా గ్రామంలో ప్రకృతివనం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. దీంతో రోజు చిన్నారులు, పెద్దలు వనంలోకి వెళ్లి సేదతీరుతున్నారు. అన్ని రకాల మొక్కలు పెంచుతుండటంతో కాలుష్యం తగ్గడంతోపాటు మనసుకు ప్రశాంతంగా అన్పిస్తుంది.
– ముత్యం, పీచర

ఎండిపోకుండా చర్యలు

గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల్లోని మొక్కలు వేసవికి ఎండిపోకుండా ప్రత్యేక చర్యలు చేపడుతాం. మొక్కలకు నిత్యం ఉదయం, సాయంత్రం రెండు పూటల నీళ్లు పట్టాలని సిబ్బందిని ఆదేశిస్తాం. పంచాయతీ పాలకవర్గాలు, కార్యదర్శుల కృషితో వనాలు సుందరంగా తయారయ్యాయి.
– నసీరుద్దీన్, ఎంపీవో

ముందస్తు హోలీ సంబురాలు


కుభీర్‌లోని అభ్యాస పాఠశాలలో..


అల్ఫోర్స్‌లో చిన్నారులు


నిర్మల్ వాసవి కిడ్స్ పాఠశాలలో

- గ్రామాల్లో కాముడి దహనం
- సందడి చేసిన చిన్నారులు, పెద్దలు

కుభీర్: మండల కేంద్రంలోని అభ్యాస ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో సోమవారం ముందస్తు హో లీ పండుగ నిర్వహించారు. కాముడి దహనం చేసి సహజ రంగులతో హోలీ ఆడారు. ప్రధానోపాధ్యాయుడు కె.నరేశ్ పాల్గొన్నారు. కుభీర్ పంచాయతీ కార్యాలయం ముందు కామదహనం చేశారు.

ముథోల్: మండల కేంద్రంలోని రబీంద్ర, అక్షర, లిటిల్ ఫ్లవార్, శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలల్లో ముందస్తు హోలీ సంబురాలు నిర్వహించారు.

భైంసారూరల్: మండలంలోని చింతల్‌బోరి ప్రాథమిక పాఠశాలలో రంగులు తయారు చేశారు. మోదుగపూలు తెచ్చి సహజ రంగు తయారీపై విద్యార్థులకు ఉపాధ్యాయులు కృష్ణ అవగాహన కల్పించారు.

కుంటాల: మండలకేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో సంబురాలు చేసుకున్నారు. ప్రిన్సిపాల్ సంతోశ్‌కుమార్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని కోతల్‌గాం, చింతల్‌బోరి గ్రామాల్లో హోలీ సంబరాలు జరుపుకొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరు, అంబకంటి, ఓలా, లింబా(కే), లింబా(బి), అందాకూర్ తదితర గ్రామాల్లో రాత్రి కాముడి దహనం నిర్వహించారు.

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్, ధర్మోర, పంచగుడి, పిప్రి, గడ్‌చాంద, లోకేశ్వరం, పోట్‌పల్లి, హథ్గాం గ్రామాల్లో కాముడి దహనం నిర్వహించారు.

భైంసాటౌన్: పట్టణంలోని ఐబీ చౌరస్తా సమీపంలో నిర్వహించిన బీజేపీ నాయకులు పవార్ రామారావ్ పటేల్, కౌన్సిలర్ విజయ్‌కుమార్ తదితరులున్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో హోలీ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ వర్ధిని, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్ తదితరులున్నారు.

నిర్మల్ రూరల్: జిల్లా కేంద్రంలోని వాసవి కిడ్స్ పాఠశాలలో హోలీ వేడుకలను నిర్వహించారు.

ఖానాపూర్: పట్టణంలోని విద్యానగర్, శివాజీనగర్, శ్రీరాంనగర్, శాంతినగర్ కాలనీల్లో కాముడి దహనం నిర్వహించారు. చైర్మన్ అంకం రాజేందర్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాచమల్ల రాజశేఖర్, వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సీఐ నారాయణనాయక్, ఎస్సై శంకర్ ఉన్నారు.


తానూరు: ఉమ్రి(కే)లో

తానూరు/నర్సాపూర్(జి)/ముథోల్ : పౌర్ణమి సందర్భంగా సోమవారం మండలవ్యాప్తంగా కాముడి దహనం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నారపరశురాం, సర్పంచ్ మీరావిజయ్, యాదవ సంఘం అధ్యక్షులు ఉప్పు దత్తాత్రి ఉన్నారు. నర్సాపూర్(జి)లో పాల్దె నరహరిశర్మ ఆధ్వర్యంలో కామునికి కుడుక, చక్కెర పేర్లు, నేతి బూరెలు నైవేద్యంగా సమర్పించి కాముడి దహనం నిర్వహించారు. ముథోల్ పాతబస్టాండ్ ఆవరణలో ఆర్ఐ అభిమన్యు, సిబ్బంది ఆధ్వర్యంలో కామదహనం నిర్వహించారు.


భైంసారూరల్: చింతల్‌బోరి పాఠశాలలో


భైంసాలో పాల్గొన్న బీజేపీ నాయకులు


నిర్మల్‌లోని ప్రియదర్శినినగర్‌లో..

పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలి

కడెం: మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేయాలని సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకులు సునారికారి రాజేశ్, ఐఎఫ్‌టీయూ నాయకుడు లింగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇన్‌చార్జి తహసీల్దార్ చిన్నయ్యకు వినతిపత్రం అందజేశారు.

మొక్కలకు నీటిని అందించాలి

తానూరు: తొమ్మిదో విడత హరితహారంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా నీటిని అందించాలని ఎంపీవో మోహన్‌సింగ్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో నర్సరీ, పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించారు. వారి వెంట ఏపీవో గంగాధర్, సిబ్బంది ఉన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి


రాచాపూర్‌లో సీడీపీవో నాగమణికి సన్మానం


భైంసాలో అధ్యాపకులు, ఉద్యోగులకు సన్మానం

లక్ష్మణచాంద: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రాచాపూర్, కనకాపూర్, వడ్యాల్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో ముందస్తు మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో నాగమణి, సూపర్‌వైజర్ భాగ్యవతిలను అంగన్‌వాడి టీచర్లు సన్మానించారు. సర్పంచ్ బొర్రవ్వ, ఎంపీటీసీ రమ తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులు, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, సుభాశ్, అర్చన, సరస్వతి తదితరులు ఉన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డీఎం అమృత ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, సిబ్బందిని శాలువాతో సత్కరించారు.

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో సోమవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి డా.సుమల హాజరై మాట్లాడారు. ఎంపీపీ కల్పన, సర్పంచు రాజన్న ఉన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

ఖానాపూర్: పట్టణంలోని ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శ్వేత, మౌనిక, సుమలతను సన్మానించారు. ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవింద్, ఉపాధ్యాయులు ప్రేమ్‌సింగ్, లాలు, ఈశ్వర్, రాజేశ్వర్, మురారి, సంతోశ్ ఉన్నారు.

నర్సాపూర్(జి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజనీదేవి అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని కేజీబీవీలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ మండల అధ్యక్షురాలు గంగామణి, అంగన్‌వాడీ టీచర్లు అరుణ,సునీత, గంగవ్వ, ప్రేమల, సులోచన, అనీస్ బేగం తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి'

కడెం: బూత్‌స్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి అల్జాపూర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కొండుకూర్ గ్రామంలో నిర్వహించిన బూత్ స్వశక్తికరణ్ అభియాన్ వర్క్‌షాప్‌నకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్, జిల్లా ఇన్‌చార్జి మ్యాన మహేశ్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమన్న, సామ రాజేశ్వర్, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ జానుబాయి, హరినాయక్, రమణారెడ్డి, రవీందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: బీజేపీ బలోపేతానికే బూత్ స్వశక్తికరణ్ అభియాన్ నిర్వహిస్తున్నామని పార్లమెంట్ ప్రభారీ అల్జపూర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మారుతీ ఇన్ హోటల్‌లో నిర్వహించిన నిర్మల్ అసెంబ్లీ బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ వర్క్‌షాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, నాయకులు మల్లికార్జున్ రెడ్డి, మెడిసమ్మె రాజు, రాజేశ్వర్ రెడ్డి, మంగ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: బీజేపీ నాయకులు, కార్యకర్తలను దూషిస్తే సహించేది లేదని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాదం అరవింద్ హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇటీవల రావుల రాంనాథ్‌ను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు శ్రీరామోజి నరేశ్, అల్లం భాస్కర్, వట్నాల రాజు, మహేంద్రనాథ్, దిలీప్, రవి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీ గ్రామానికి చెందిన రాజారెడ్డి, ఈశ్వర్, సాయిచరణ్‌కు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు ముగ్గురికి పంచాయతీ ఆవరణలో ముగ్గురికి రూ.80 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆనందం, దేవన్న, సాయారెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, దేవన్న, శ్రీనివాస్, వెంకట్‌పటేల్ ఉన్నారు.

పాఠశాలకు గ్లాసుల విరాళం

భైంసాటౌన్: పట్టణంలోని ఏపీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నాలుగో వార్డు కౌన్సిలర్ చందూలాల్ ఆధ్వర్యంలో స్టీల్ గ్లాసులు అందజేశారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో 180 మంది విద్యార్థులకు గ్లాసులు అందించారు. హెచ్ఎం విశ్వనాథ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

న్యాక్ శిక్షణ తరగతులు

భైంసారూరల్: మండలంలోని సుంక్లి గ్రామంలో సోమవారం న్యాక్ శిక్షణ తరగతులు నిర్వహించారు. 15 రోజులపాటు ఎలక్ట్రీషియన్‌పై శిక్షణతోపాటు భోజన వసతి కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను సైతం అందిస్తామని.. ఆసక్తి కల్గిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు రమేశ్ సూచించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కుంటాల: మండలంలోని కల్లూరు గ్రామంలో ఉపాధిహామీ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులను సోమవారం నాయకులు ప్రారంభించారు. సర్పంచ్ పద్మాబాయి, వైస్ ఎంపీపీ మౌనిక నవీన్, పెంటవార్ దశరథ్, చిన్నారెడ్డి, దత్తు, సునీల్‌గౌడ్, వెంకటేశ్, శ్రీనివాస్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని కుంబి గ్రామంలో రూ.3 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు కోఆప్షన్ సభ్యులు గజానంద్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రజాక్, మారుతి, గణేశ్, విజయ్, దత్తు, దిలీప్ తదితరులు ఉన్నారు.

ముథోల్: మండలంలోని ఎడ్‌బిడ్ తండాలో సర్పంచ్ ధూమానాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఉపాధిహామీ పథకం కింద సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. రేఖానాయక్, తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ

నర్సాపూర్(జి): మండలంలోని టెంబరేణి గ్రామంలో రూ.25లక్షలతో చేపట్టే శ్రీ చక్ర లింగేశ్వరస్వామి ఆలయ ఆకృతులు, ప్రహరీ నిర్మాణం, రూ.ఐదు లక్షలతో చేపట్టే రజక సంఘ భవన నిర్మాణ పనులకు సోమవారం జెడ్పీటీసీ చిన్నరామయ్య, సర్పంచ్ సిరిపెల్లి దత్తు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపెన్ రాజేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారాం, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

ముథోల్: మండల కేంద్రంలోని ఖాజన చెరువు పరివాహక ప్రాంతాల్లో సోమవారం ఉపాధి పనులు ప్రారంభించారు. ఎంపీడీవో సురేశ్‌బాబు, ఏపీవో శిరీష పనులు పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. పొలాలకు వెళ్లే రోడ్డు పనులను చేపట్టనున్నట్లు ఏపీవో తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సోని ఉన్నారు.

పొట్టపెల్లి(కే)లో..

లక్ష్మణచాంద: ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలోని పొట్టపెల్లి(కే)లో సోమవారం నీటి కుంట పనులను ప్రారంభించారు. పశువుల దాహార్తి తీర్చేందుకు చేపట్టిన పనులను టీఏ నారాయణ, ఎఫ్ఏ శ్రీనివాస్ పరిశీలించారు.

అర్జీల స్వీకరణ

ముథోల్: మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ఫిర్యాదుల విభాగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్యాంసుందర్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల విభాగంలో పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు సమర్పించగా అధికారులు స్వీకరించారు. ఎంపీడీవో సురేశ్‌బాబు, ఎంఈవో మైసాజీ, ఏపీఎం అశోక్ ఉన్నారు.

కుంటాల: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో సూర్యాపూర్ పెద్ద చెరువు వర్షాల కు తెగిపోయిందని మరమ్మతులు చేపట్టాలని రైతులు అర్జీ సమర్పించారు. తహసీల్దార్ ఎంఏ కలీం, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, పశువైద్యాధికారి ప్రకాశ్, డీటీ నరేశ్‌గౌడ్, ఎంపీవో రహీం, ఆర్ఐ విజయ్, ఏపీఓ నవీన్, భోజన్న పాల్గొన్నారు.

30 మంది రక్తదానం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఏఆర్ యువ సైన్యం ఆధ్వర్యంలో బాగులవాడ కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేందర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరంలో 30 మంది యువకులు రక్తదానం చేసి వారి అభిమానం చాటుకున్నారు. అనంతరం సాగర్ కాలనీలోని వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కుర్మ రాజు, అయ్యన్నగారి మహేందర్, అడప నవీన్, వంశీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఎన్నిక

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ కళాశాలలో పీడీఎస్‌యూ జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఆజాద్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వాగ్మారే మహేందర్, కార్యదర్శిగా గడ్పాలే నవీన్, ఉపాధ్యక్షుడిగా పవన్, సహాయ కార్యదర్శిగా ఆకాశ్, కోశాధికారిగా గంగరాజును ఎన్నుకున్నారు.

సన్మానం

ఖానాపూర్: జిల్లా కేంద్రంలో సోమవారం టీఎన్జీవో అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు భిక్షమమ్మ ఆధ్వర్యంలో మండలానికి చెందిన గాయకుడు బొమ్మెన రాకేశ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వరలక్ష్మి, తదితరులు ఉన్నారు.

గ్రంథాలయంలో నూతన సిలబస్ పుస్తకాలు

నిర్మల్‌చైన్‌గేట్: డాక్టర్ అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కావేరి గ్రంథాలయంలో పోటీ పరీక్షల కోసం నూతన సిలబస్ పుస్తకాలు అందుబాటులో ఉంచినట్లు తీసుకొచ్చామని లైబ్రేరియన్ దీపక్ తెలిపారు. ఉచితంగా గ్రామీణ విద్యార్థుల కోసం 2017 నుంచి గ్రూప్–2 , 3, 4 , పోలీస్, హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగాల కోసం పోటీ పడే వారికి ఇక్కడ అన్ని పుస్తకాలు ఉంచామన్నారు. ఉదయం 7:30 నుంచి రాత్రి 11 వరకు పాఠకులు చదువుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.

జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలు

నిర్మల్‌టౌన్: త్వరలో జిల్లావ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్మల్ సైనిక్ అచీవర్స్ కమిటీ సభ్యులు అన్నారు. జిల్లా కేంద్రంలోని సాగర్‌కాలనీ డవ్ వృద్ధాశ్రమంలో సోమవారం నిర్మల్ సైనిక్ అచీవర్స్ కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనం, కూర్చునేందుకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు ప్రేమేందర్, అరుణ్, నందగోపాల్, విశ్వనాథ్, సాయికుమార్, నరేష్, సుధాకర్, మనీశ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం మృతి తీరని లోటు

కుంటాల: మండలంలోని సూర్యాపూర్ హెచ్ఎం వంగ లాలన్న గుండెపోటుతో మృతి చెందడం తీరని లోటని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సోమవారం మెదన్‌పూర్ పాఠశాలలో ఆయన మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. హెచ్ఎం నరేశ్‌కుమార్, రవీందర్ పాల్గొన్నారు.

ప్రారంభమైన సప్తాహం

తానూరు: మండలంలోని భోసి లక్ష్మీనారాయణ ఆలయంలో సోమవారం అఖండ హరినామ సప్తాహం ప్రారంభమైంది. ఉదయం జ్ఞానేశ్వరి పారాయణం, మధ్యాహ్నం గాత భజన, రాత్రి కీర్తన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గ్రామ కమిటీ, సప్తాహం కమిటీ సభ్యులు, వార్‌కరి భక్తులు ఉన్నారు.

డీటీడీవోను కలిసిన ఉద్యోగులు

ఖానాపూర్: నిర్మల్ డీటీడీవోగా బాధ్యతలు చేపట్టిన జాదవ్ అంబాజీని సోమవారం నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఆ సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేబీసీ నారాయణ, జిల్లా అధ్యక్షులు రాజలింగు, ప్రధాన కార్యదర్శి వసంత్ తదితరులున్నారు.

ముగిసిన వేడుకలు

లోకేశ్వరం: మండలంలోని భాగాపూర్ శివారులోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి సహిత రాజ్యలక్ష్మీ వేడుకలు సోమవారం ముగిశాయి. చివరిరోజు స్వామివారి కల్యాణం వేదపండితులు సంతోష్ జోషి జరిపించారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గంగాధర్, కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, గంగన్న, సాయారెడ్డి ఉన్నారు.

కంటివెలుగు ప్రారంభం

భైంసాటౌన్: పట్టణంలోని ఆరో వార్డు పరిధిలో కంటివెలుగు శిబిరాన్ని సోమవారం కౌన్సిలర్ శాంతాబాయి గడేకర్ ప్రారంభించారు.



గూడు గోడు వినిపించేందుకు..

జిల్లాలోని ఖానాపూర్ మండల కేంద్రానికి చెందిన ఈ దివ్యాంగురాలి పేరు లలిత. అధికారులను కలిసి తన గోడు వెళ్లబోసుకునేందుకు 50 కిలోమీటర్లు ప్రయాణించి సోమవారం కలెక్టరేట్‌కు వచ్చింది. కలెక్టర్‌కు అర్జీ సమర్పించేందుకు ప్రజాఫిర్యాదుల విభాగానికి వెళ్తుండగా డీఆర్డీవో విజయలక్ష్మి.. ఈమెతో మాట్లాడి సమస్య తెలుసుకొంది. తనకు ఇల్లు లేదని, డబుల్ బెడ్ రూంతోపాటు ట్రై సైకిల్ మంజూరు చేయాలని లలిత వేడుకుంది. అంతకుముందు ఈమె పాకుతూ వస్తుండగా కలెక్టర్ గమనించి.. గ్రీవెన్స్ హాల్లోకి వచ్చే దివ్యాంగులను ట్రైసైకిల్‌పై తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. వెంటనే అటెండర్ మూలన ఉన్న ట్రై సైకిల్ దుమ్మును దులుపుతూ కన్పించారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

గ్రామసభ

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో సోమవారం ఉపాధిహామీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్పన మాట్లాడుతూ కూలీలందరికీ పని కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోపాలకష్టారెడ్డి, సర్పంచ్ రాజన్న ఉన్నారు.